"కొంచెం నా పరిస్థితి కూడా అర్థం చేసుకో జయా!" ఎంతో సౌమ్యంగా అన్నాడు రామారావు.

"ఏమిటీ అర్థం చేసుకునేది?" ఆడ సింహంలా గర్జించి తల విసురుగా తిప్పుకుంది జయలక్ష్మి. ఆ వూపుకి జుట్టు ముడి విడి, కేశరాశి భుజాలనిండా పరచుకుంది! ఏడ్చి ఏడ్చి కళ్ళు ఎర్రగా కెంపు తేలాయి. చురకత్తుల్లాంటి కంటి కొసలతో భర్తని మిర్రి మిర్రి చూసింది.

అదే మరో మగాడయితే ఈపాటికి ఝుడుసుకునే వాడే! కాని పాపం....అలవాటు పడ్డ ప్రాణం కావటంచేత రామారావు అదర్లేదు. నిస్సహాయంగా భార్యకేసి చూశాడు.

"నేను ఏమడిగానని? నగలడిగానా నాణ్యాలడిగానా? పెళ్ళయిన ఏడాదికి ఒక చీర కొనియ్యమన్నాను. శ్రావణ శుక్రవారం కదా అని మనసు పడ్డాను. ఆ మాత్రానికే ఇంత మొఖం చూసుకుంటారనుకోలేదు. చివరికి నే చస్తే నా 'శ్రార్ధం' పెట్టేటట్లు కూడా లేరు మీరు...." ఆవేశంతో రొప్పుతోంది జయలక్ష్మి.

రామారావు బాధగా తల వంచుకున్నాడు!

ముద్దు ముచ్చట్లు ఏవీ తీర్చలేని అసమర్థుడయి పోయాడు! అందుకు అతను విచారించని క్షణం లేదు!

నిజమే! జయ బాధపడిందంటే అర్థం వుంది. అయినా ఆమె ఏం కోరుకుంది? శ్రావణ శుక్రవారం కోసం ఒక చీర అడిగింది!....

తన భార్య తలంటుకుని, జడలో పచ్చ చామంతులు తురుముకుని, కొత్త చీర కట్టుకుని పసుపు కాళ్ళతో నట్టింట్లో తిరిగితే చూడాలని తనకి మాత్రం లేదూ? కాని డబ్బు వెసులుబాటు చిక్కలేదు. చేతిలో పైసాలేదు. పండుగ పది రోజుల్లోకి వచ్చింది. ఇప్పటికే అయినవాళ్ళందరి దగ్గరా చెయ్యిచాపి తలకుమించిన అప్పు చేశాడు. అయినా నిరుత్సాహపడలేదు. ఎలాగో భార్య ముచ్చట తీర్చాలనే తాపత్రయ పడుతున్నాడు.

కాని భర్త జాప్యం సహించలేక పోతోంది జయలక్ష్మి! ఆమెలో రోషం తన్నుకుని వస్తోంది!

"నేనేమడిగానని! చీరేకదా?" అని భర్తని నిలేసింది.

"నిజమే జయా! నువ్వు అడిగింది చీరే! కాని ఆ చీర కూడా కొనియ్యలేని దరిద్రుడ్ని నేను" దెబ్బతిన్న అభిమానంతో అన్నాడు రామారావు.

జలజలా రాలుతున్న కన్నీటిని అదిమి చివ్వున తలెత్తింది జయలక్ష్మి.

"కాదు! దరిద్రులు మీరుకాదు. మా నాన్న! మా నాన్న దరిద్రుడు కాబట్టి నన్ను మీకు ఒదుల్చుకున్నాడు. పెళ్ళయి ఏడాది అయింది. మళ్ళీ నా అతీ గతీ కనుక్కోలేదు. ఈ ఇంట్లో నేను వున్నది చాకిరీకి, మాటలు పడటానికేగాని సుఖపడటానికికాదు. మిమ్మల్ని అని ఏం ప్రయోజనం? మా నాన్ననవాలి!" ఆవేశంలో తాను ఏం మాట్లాడుతోందో కూడా మర్చిపోయి నోటికి వచ్చినట్లు దురుసుగా మాటలు జారింది.

భార్య వదిలే వాగ్బాణాలు సూటిగా రామారావు మెత్తని హృదయంలో దిగబడ్డాయి! గాయపడ్డ హృదయంతో మారు మాట్లాడకుండా భార్య సముఖం నుంచి నిష్క్రమించాడు రామారావు!


*

శ్రావణశుక్రవారం రానేవచ్చింది!....

యథావిధిగా వరలక్ష్మి వ్రతం చేసుకుని "తోరం" కట్టుకుంది జయలక్ష్మి.

# "నాకు మీ ప్రేమే కావాలి"

కాకాని కమల



అతనికి భార్య అంటే వల్లమాలిన ప్రేమ. నిజమే. పెళ్ళయి ఏడాది అవుతున్నా ఇంతవరకూ తను భార్యకి ఏ చిన్న కానుకా ఇయ్యలేక పోయాడు. కారణం తన ఆర్థిక పరిస్థితి ఈ మధ్య మరీ దిగజారింది.

రామారావు ఓ చిరుద్యోగి.

ఈ మధ్యనే తండ్రి కాలం చేశాడు. రామారావే ఇంటికి పెద్దకొడుకు కావటంతో బాధ్యతంతా అతని భుజాలమీదే పడ్డది. తండ్రి పోయాక తల్లి ఆరోగ్యం దిగజారింది. ఆవిడ రోగానికి ఎక్కడి డబ్బు చాలటంలేదు. తండ్రి ఎలాగూ లేడు. తల్లినయినా దక్కించుకుందామని అతని ఆశ. కాగా ఈ ఏడాదిలో ఇద్దరు చెల్లెళ్ళు పురిటికి వచ్చారు. గోరుచుట్టుమీద రోకటిపోటులా ఖర్చులన్నీ అట్లా ఒకదానిమీద ఒకటిగా ఎక్కరావటంతో రామారావు ఆర్థిక పరిస్థితి బాగా దిగజారింది. ఈ సంసారపు లంపటంతో భార్య

# భయం! భయం!!

భయం! భయం!!
ప్రతిదీ....భయం!
నేనంటే....భయం....!!
నను వెంటాడే
నా నీడంటే....భయం!

చీకటి భయం—వెలుతురు భయం
చీకటి మాటున ఈ రోకటి పోట్లంటే....
కాటుక కళ్ళల్లో....మాటి మాటికి భయం! భయం!

వెలుతురులో గీటుగా....వెలుగే జిలుగంతా
చీకటి మాటున నలిగే బూటకమని
తెలిసిన క్షణ క్షణం భయం! భయం!!

మంచి భయం—చెడు భయం
మంచి చెడుల మధ్య జరిగే
పోరాటం మరీ భయం.

మంచి చేసే మనిషిని చూస్తుంటే....
మనిషిలోని ఆ మంచిని చూసి భయం! భయం!

చెడు జరిగే తరుణాలలో—మది విరిగే పరిణామాలకు
ఎదలోని కరుణా ప్రవాహం—చూస్తేనే భయం భయం!

నీతి భయం—అవినీతి భయం
నీతికీ....అవినీతికి మధ్య అంతరమే....అతి భయం

జరిగే అవినీతికి అండగా నిలవకున్నా....
కరగని గుండెలు గల....ఆ మొండివాళ్ళ నాపలేని
నా యీ అసహాయత్వపు తత్త్వానికి....
అసహ్యంతో నేనంటేనే నాకెంతో భయం భయం!!

సుఖం భయం—దుఃఖం భయం
సుఖ దుఃఖ సంగమం....అంతులేని భయం.

స్వార్థం పెరిగి....సౌఖ్యం మరిగి
మానవసేవే తరిగి....మాధవ సేవే కరిగే....
సుఖంతో అనుభవమే అత్యంత భయం భయం!!

విషాదాన్ని విడలేక—జీవితంలో ఓడలేక
అతకలేక....బ్రతకలేక—అలసినా ఆగలేక
ఆశలేవి తీరని నికృష్టపు బ్రతుకంటే
నిమిష నిమిషం భయం భయం!!
ఆశ భయం—నిరాశ భయం
ఆశానిరాశల మధ్య—ఊగిసలాటే భయం భయం.

ఆశా నిరాశల నడుమ—నింగీ....నేలల నడుమ
పయనం సాగించలేక—ఇక ముందుకు సాగలేక
అనుక్షణం వేగలేక—అణువణువు భయం భయం.

మనిషి భయం! పశువు భయం!
పశువులాంటి మనిషంటె....మరీ మరీ....భయం! భయం!

వాతలేసి—మేత వేసి
పశువు తాడు మెడకేసి....
పెంచిన ఆ తీరే మరిచి
పొగరుబోతుగా మారే....
మనుషుల్లాంటి పశువులంటే
అమ్మో! అసలే....భయం! భయం!

మంచిని పెంచే మనసులలో
కడివెడు విషాన్ని చిందించి
ప్రేమను చిలికించే హృదయాలలో
అకారణ ద్వేషం రగిలించి
మనసును విరిచేసే—మమతను అణచేసే....
ఈ నరులనే వానరులంటేనే భయం! భయం!

అర్థంకాని జీవితాలకు—అంతా భయం! భయం!
ఇదే ఇంక క్రమమైతే—విశ్వమే వక్రమైతే....
ఆకలికి ఆగలేక—అన్యాయం ఓపలేక
బాధతో వేగలేక—అక్రమాన్ని అణచలేక
మనిషిని మనిషే—మారణహోమం చేసి
ముక్కలు చెక్కలుగా చీల్చి—కుక్కల్లా
పీక్కుతినే అతిదారుణ తరుణం
రావచ్చనే ఊహే....!! ఓహ్....
అతి భయంకరమైన....భయం!!!

—"ప్రభు"

రామారావు భార్యకి చీర అయితే తెచ్చాడుగాని ఆమె మొఖం మాత్రం విప్పారలేదు.

"ముష్టి .... నలభయి రూపాయిల చీర! నా వయసువాళ్ళంతా వులీ వులీ, టెరికోన్‌లు కడుతుంటే నేను అమ్మమ్మకి మల్లే నేత చీరలు కట్టే ఖర్మ!...." అంటూ ఈసడించుకుంది.

ఎంతో ప్రేమతో భార్యకి తొలిసారిగా చీర కొన్న రామారావు ఉత్సాహమంతా చప్పగా చల్లారి పోయింది! పాపం....ప్రస్తుత పరిస్థితుల్లో అతని స్తోమతుకి అదే ఎక్కువ. అయినా భార్య ముచ్చట తీర్చాలన్న వుబలాటంతో చాలా ఇబ్బందుల్ని ఎదుర్కొని 40 రూపాయలు చీర కోసం వెచ్చించాడు. కాని భార్య నుంచి చిన్న మెచ్చుకోలు కూడా దక్కలేదు!

అయినా రామారావు పెద్దగా బాధ పడలేదు!

"జయా! ఖరీదు తక్కువనిగాని నీ పచ్చటి ఒంటికి ఈ చీర చాలా అందంగా నప్పింది. నిజంగా ఇప్పుడు నువ్వెంతముద్దు వస్తున్నావో తెలుసా?" అంటూ ఆవేశంగా భార్య భుజాలు పట్టుకుని దగ్గరికి తీసుకోబొయ్యాడు!

"ఊ....దీనికి మాత్రం ఏం తక్కువ లేదు" అంటూ విసురుగా భర్తని దూరంగా నెట్టి విడిపించుకుంది.

ఆ రోజు సాయంత్రం తెలుసున్న వాళ్ళింటికి పేరంటానికి వెళ్ళి అట్నుంచి అటే స్నేహితురాలు జానకిని చూద్దామని బయలుదేరింది.

జానకి భర్త పెద్ద బిజినెస్ మాగ్నెట్!

జానకి పుట్టింటివారూ అత్తింటివారూ కూడా బాగా లక్షాధికార్ల క్రిందకే వస్తారు.

జానకి అదృష్టానికి అసూయపడని క్షణం లేదు జయలక్ష్మి.

జానకి ఇంటి గేటు చూస్తూనే జయలక్ష్మి హృదయం ఈసుతో మూల్గింది.

ఆ పెద్ద బంగళా గేటు దాటి- ఇరుప్రక్కలా వున్న పూల మొక్కల్ని పరికిస్తూ హాల్లోకి అడుగు పెట్టిన జయ—వులిక్కిపడింది!

ఎదురుగా బీరువా అద్దంలో ఆమె ప్రతిబింబం నిలువెత్తుగ కట్టెదుట నిలిచింది!....

పచ్చటి శరీరానికి బుట్టాలతో వున్న ఆ కనకాంబరం రంగు చీర వింత శోభని కూరుస్తోంది. సోగలు దేరిన కళ్ళతో, పరిపూర్ణ ఆరోగ్యంతో మిసమిసలాడుతున్న ఆమె ఒంటికి ఆ చీర ఎంతో అందంగా మరెంతో పొందికగా నప్పింది. పైగా ఇప్పుడు జయకి 5వ నెలేమో—ఇంకా ఎంతో నిండుగా వుంది ఆమె రూపం!....

"నిజమే! ఇందాకా భర్త ప్రశంసిస్తే ఏమో అనుకుంది. కాని వాస్తవానికి ఆ చీర తనకి ఎంత అందంగా అమిరింది! ఎంత పొందికగా వుంది!" జయలక్ష్మి పెదవులపై సన్నటి గర్వంతో కూడిన మందహాసం కదిలింది.

నెమ్మదిగా హాలులోకి అడుగుపెట్టిన జయ "జానకీ!" అని పిలవబోయి చప్పున ఆగిపోయింది!

పక్కనే బెడ్‌రూమ్‌లోంచి జానకి, ఆమె భర్త విఠల్ మాట్లాడుకునే మాటలు అప్రయత్నంగా ఆమె చెవులకి సోకాయి!....

"ఇప్పుడు మళ్ళీ ఎందుకండీ అంత అర్జంటుగా బొంబాయికి? మొన్ననే కదా వెళ్ళారు? పండగపూటా కూడా మీరు ఇంట్లో వుండకపోతే నాకెల్లా వుంటుంది?" అంటోంది ప్రాధేయ పూర్వకంగా జానకి.

"పండగ అంటూ ఇంట్లో కూర్చుంటే వ్యాపారస్థులకి ఎలా కుదురుతుంది? బిజినెస్ పని మీద రాత్రికి వెళ్ళక తప్పదు. 'ప్లేన్'కి టిక్కెట్ కొనడం కూడా జరిగిపోయింది" అంటున్నాడు ఆమె భర్త విఠల్.

"ఆఁ....మీరు అక్కడ చేసే బిజినెస్ ఏమిటో నాకు బాగా తెలుసు. ఆ గుర్రప్పందాలకేగా! ఈ మధ్య మీకు పెట్ పార్టీలు, గుర్రప్పందాలు ఎక్కువైపొయ్యాయి. మీకీ భార్యతో కాలక్షేపం కంటె క్లబ్‌డాన్సులే బాగుంటాయి!" జానకి గొంతు ఏడుపులోకి దిగింది.

"దేవదేవుడు చిదానంద స్వరూపి. ప్రకృతియే తద్దేవ సృష్టి. ప్రకృతి, అందలి జీవకోటి సృష్టికర్తయగు పరమాత్మని యానంద చిహ్నితము. వివేకతేజో వికసనమే "జీవి"కిని "జీవము"కును తారతమ్యము."

—టి. వి. సుబ్బాయమ్మ

"జానకీ! అనవసరంగా గొడవచెయ్యకు. నీకిప్పుడేం తక్కువ చేశానని? నాలుగు వందలు పెట్టి పట్టుచీర తెచ్చానా, వాటి మీదకి మ్యాచింగ్ నగల సెట్ కూడా కొన్నాను. నీ సరదాలేవో నువ్వు చూసుకోవాలిగాని నన్ను ఇంట్లో కట్టి పడెయ్యాలని మాత్రం చూడకు. ఛీ....ఛీ ఇంటికి వస్తే చాలు సాధింపులు.... ఏడుపులు...."

"అవును. నాకు ఏడుపు కాక ఇంక మిగిలింది ఏమిటి? ఈ వెధవ డబ్బు ఇంత వుంది. ఎందుకు? నన్ను రొష్టు పెట్టటానికి కాకపోతే?" జానకి ఏడుపు వెక్కిళ్ళలోకి దిగింది.

జయలక్ష్మి స్థాణువులా నిల్చుండిపోయింది.

"అస్తమానం బయట ఎక్కడని తిరుగుతాను జయా! హాయిగా మంచి కాఫీ తాగుతూ మనిద్దరం కబుర్లు చెప్పుకోవచ్చని ఆఫీసు నుంచి సరాసరి ఇంటికి వచ్చేశాను...."

"నేత చీర అయితేనేం? నీకెంత చక్కగా నప్పిందో తెలుసా? వచ్చేసారికి ఖరీదయిన చీర కొనిస్తాగా!"

అనునయంగా వినిపించే భర్త మాటలు జ్ఞాపకానికి వచ్చాయి జయలక్ష్మికి.

అంతే! ఇంకొక్క క్షణం కూడా అక్కడ నిలవలేకపోయింది. రివ్వున వెనుతిరిగి గబగబా రోడ్డు మీదికి వచ్చేసింది....

తను ఎంత అవివేకురాలు! స్వర్గసీమలాంటి ఇంటిని, దేముడులాంటి భర్తని తూలనాడుకుని, ఎండమావిని చూసి భ్రమ పడింది. నిజంగా తన భర్త ఎంత సహృదయుడు! అంతటి అనురాగమూర్తినా తాను విసిల్చుకుంది! వెధవ చీర కోసం ఆయన్ని ఎన్ని మాటలంది? తను ఇన్నాళ్ళుగా, జానకి ఐశ్వర్యాన్నే చూసింది కాని, విఠల్‌లాంటి భర్తని తాను ఒక్కక్షణం భరించగలదా? భగవాన్! నాకు ఆ లక్షలు వద్దు.... విఠల్‌లాంటి భర్తా వద్దు! కనుపించని దేముడికి మనసులోనే మ్రొక్కుకుని వడివడిగా ఇంటి వైపు నడిచింది.

జయలక్ష్మి వెళ్ళేసరికి రామారావు వంట గదిలో నడుం బిగించి బ్రహ్మాండంగా వంట చేసేస్తున్నాడు.

అంత తొందరగా వచ్చిన భార్యని చూసి విస్తుబొయ్యాడు. "అదేమిటి జయా! అప్పుడే వచ్చేశావేం? నువు జానకి ఇంటికి వెడితే తొందరగా రావుకదా అని నేనే వంట ప్రయత్నం చేస్తున్నాను...." అన్నాడు.

జయలక్ష్మి మౌనంగా భర్తకేసి చూసి సెనగల మూట గట్టు మీద పెట్టింది.

"ఏం తోచక ఇప్పుడే కొద్దిగా కాఫీ చేసుకు త్రాగాను. నీకు కూడా కొంచెం ఇవ్వమంటావా?"

జయలక్ష్మి పెదవి విప్పలేదు.

భార్య మౌనం అతడ్ని బాధించింది.

ఆ జానకి మళ్ళీ ఏ పట్టుచీరో, నగల పెట్టో చూపించి వుంటుంది. మళ్ళీ ఏ "కోల్డ్‌వారో" లేవదియ్యదు కదా జయ....అని భయపడ్డాడు రామారావు.

చేతిలోని గరిట గిన్నెమీద పెట్టి నెమ్మదిగా భార్యవైపు తిరిగాడు రామారావు.

"ఏం జయా! నా మీద కోపం ఇంకా పోలేదా? ఏం నీ స్నేహితురాలు నీ చీరని ఆక్షేపించిందా? ఆవిడకేం? లక్షాధికారి భార్య గనక ప్రతి పండక్కి పట్టుచీరలు కొంటుంది. వచ్చేసారి నీకు ఇంతకంటె మంచి చీర కొనిస్తాగా? నాకు మాత్రం నిన్ను సుఖపెట్టాలని వుండదా చెప్పు?" భార్య కళ్ళల్లోకి చూస్తూ అనునయంగా ఆమె భుజాలు పట్టుకున్నాడు.

తల అడ్డంగా వూపింది జయలక్ష్మి.

"ఊహుఁ....నాకు చీరలువద్దు నగలువద్దు...." కళ్ళనిండా నీళ్ళు నిండి చెంపల మీద జలజలా రాలాయి.

రామారావు ఆశ్చర్యంగా చూశాడు!

"ఊఁ....మరేం కావాలి చెప్పు?" లాలనగా ఆమెని హృదయంలోకి పొదువుకున్నాడు రామారావు.

"నాకీ చీరలూ వద్దు....నగలూ వద్దు....నాకు ఈ అదృష్టమే కావాలి....నాకు మీ ప్రేమే కావాలి...." తమకంగా భర్త ఛాతీ మీద వ్రాలింది జయలక్ష్మి. □